# ఏరువాక ఫౌండేషన్- వ్యవసాయ వార్షిక అవార్డులు -2024, తెలంగాణ

## ఏరువాక ఫౌండేషన్ గురించి :

రైతు సాధికారత కోసం వ్యవసాయ తెలుగు మాసపత్రికైన "ఏరువాక" ద్వారా ఇరు తెలుగు రాష్ట్రాల్లోని వ్యవసాయ సమాజానికి, అనుబంధ రంగాలకు "ఏరువాక ఫౌండేషన్" తన వంతు సహకారం అందిస్తోంది. భారతదేశంలోని ఏ ప్రాంతీయ భాషలోనైనా మల్టీ కలర్ ఆర్ట్ పేపర్లో ముద్రించే ఏకైక వ్యవసాయ మాసపత్రిక. తాజా వ్యవసాయ ఆవిష్కరణలు, కొత్త వ్యవసాయ పద్ధతులు మరియు ఆధునిక వ్యవసాయంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొనే విధముగా రైతును శక్తివంతం చేయడమే ఏరువాక మాసపత్రిక యొక్క ప్రధాన కర్తవ్యం. వ్యవసాయం, వ్యవసాయ సంబంధ రంగాలలో మరియు వ్యవసాయ వ్యాపారంలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడం కొరకు సృజనాత్మక, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు మా వ్యాసాల రూపంలో రైతుకు అందుబాటులో వుంచటం ద్వారా రైతుల మరియు గ్రామీణ కమ్యూనిటీ యొక్క సంక్షేమాన్ని ప్రోత్సహిస్తుంది, తద్వారా మార్కెట్లో అత్యుత్తమ ధరలకు రైతులు తమ ఉత్పత్తులను విక్రయించవచ్చు.

## లక్ష్యం :

వ్యవసాయ రంగంలో కృషిని గుర్తించి, అలాగే తదుపరి ప్రయత్నాలను ప్రేరేపించడానికి, ఏరువాక ఫౌండేషన్ వివిధ విభాగాలలో అవార్డులను ఏర్పాటు చేసింది. ప్రతి సంవత్సరం తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తున్న వ్యవసాయ కళాశాలలు మరియు వాటి అనుభంద విభాగాలలో, వ్యవసాయ కంపెనీలు, కెవికెలలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు, పాత్రికేయులు, అగ్రి యాప్స్, సామాజిక మాధ్యమాల నిర్వాహకులు మరియు సృజనాత్మక రైతుల యొక్క విశిష్టమైన సేవలను ఏరువాక ఫౌండేషన్ గుర్తించి ఈ అవార్డులను అందిస్తుంది.

**దరఖాస్తులు పంపడం కొరకు పోస్టల్ చిరునామా :**


**ఏరువాక ఫౌండేషన్**

**701/J, 7వ అంతస్తు,**

**బాబుఖాన్ ఎస్టేట్, బషీర్ బాగ్,**

**హైదరాబాద్, తెలంగాణ - 500 001**


# ఏరువాక ఫౌండేషన్

## వ్యవసాయ వార్షిక అవార్డులు -2024, తెలంగాణ

# దరఖాస్తులకు ఆహ్వానము

**దరఖాస్తులను పంపించుటకు చివరి తేది :**

## నవంబర్ 24, 2024

**దరఖాస్తులను ఈ క్రింది వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు**

**www.eruvaakafoundation.com**


**E-mail: eruvaakafoundation@gmail.com**

**7075751969, 7075612969**

# విభాగాలు

**ముఖ్య ఉద్దేశం:**
వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో వ్యక్తిగత శాస్త్రవేత్తలు, రైతులు, FPOలు, విద్యార్థులు మరియు సృజనాత్మక రైతుల యొక్క అసాధారణ కృషిని గుర్తించడం కొరకు.

**అర్హతా ప్రమాణాలు:** తెలంగాణకి సంబంధించిన అందరూ దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎంపిక విధానం:** ప్రామాణిక మూల్యాంకన పాయింట్ల ఆధారంగా నిపుణుల స్క్రీనింగ్ కమిటీ ఉత్తమ అభ్యర్థులను ఎంపిక చేస్తుంది.

**1. ఉత్తమ శాస్త్రవేత్త:**

| | |
|---|---|
| అగ్రానమి | ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ |
| సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ | ఫుడ్ టెక్నాలజీ |
| మొక్కల జన్యు శాస్త్రం | వ్యవసాయ యంత్రాలు మరియు పనిముట్లు |
| ప్లాంట్ పాథాలజీ | ఆక్వాకల్చర్ |
| అగ్రికల్చరల్ ఎంటమాలజీ | డెయిరీ టెక్నాలజీ |
| వ్యవసాయ విస్తరణ | పశువైద్యం |
| హార్టికల్చర్ | |

**2. ఉత్తమ రైతు:**

| | |
|---|---|
| వరి సాగు | ఆక్వాకల్చర్ |
| పత్తి సాగు | కోళ్ల పెంపకం |
| మిర్చి సాగు | పుట్టగొడుగుల సాగు |
| చిరుధాన్యాల సాగు | సమీకృత వ్యవసాయ వ్యవస్థలు |
| మొక్కజొన్న సాగు | పండ్ల సాగులో ఉత్తమ సృజనాత్మక రైతు |
| సెరికల్చర్ | కూరగాయల సాగులో ఉత్తమ మహిళా రైతు |
| పశు పోషణ | ఉత్తమ సృజనాత్మక రైతు |

**3. ఉత్తమ మిద్దె తోట పెంపకం దారులు :** (1వ, 2వ మరియు 3వ బహుమతులు)

**4. ఉత్తమ సేంద్రియ రైతు :** (1వ, 2వ మరియు 3వ బహుమతులు)

**5. ఉత్తమ విస్తరణ విభాగం :** (వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు, **VAA, AEO, AO, HO, SMS,** మొదలగునవి)

**6. వ్యవసాయ సేవలో ఉత్తమ డిజిటల్ వేదిక :**
(యూట్యూబ్ ఛానల్, సోషల్ మీడియా ఖాతాలు)

**7. ఉత్తమ వ్యవసాయ ఇ - యాప్:**
(వ్యవసాయానికి సంబంధించిన ఏదైనా స్ట్రీమ్ యొక్క అత్యుత్తమ మొబైల్ యాప్ లేదా ఇ కామర్స్ అప్లికేషన్ లు)

**8. ఉత్తమ FPO:**

**9. ఉత్తమ వ్యవసాయ పాత్రికేయుడు (విలేఖరి):**

**10. ఉత్తమ సృజనాత్మక ఆలోచన :** (ఇది విద్యార్థులకు మాత్రమే)

1. **UG** - 1వ, 2వ మరియు 3వ బహుమతులు
2. **PG** మరియు **Ph. D** – 1వ, 2వ, 3వ బహుమతులు

# దరఖాస్తు ఫారం నింపడానికి సూచనలు

1. దరఖాస్తు ఫారాన్నిచదివి పూర్తి చేయడానికి తగినంత సమయాన్ని కేటాయించండి.
2. ప్రశ్నలను సక్రమంగా చదివి, దరఖాస్తు ఫారంలో పేర్కొన్న అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
3. దరఖాస్తు ఫారం మాకు పంపే ముందు మీ సమాధానాలు సరైనవిగా ఉన్నాయో లేదో ధృవీకరించుకోండి.
4. స్క్రీనింగ్ కమిటీ మీ సమర్థత/పనిని అర్థం చేసుకునేవిధంగా సమర్థవంతమైన రీతిలో సమాధానాలు రాయండి.
5. అదనపు సమాచారం కొరకు ప్రత్యేక షీట్ లను ఉపయోగించండి.
6. దయచేసి సంబంధిత జిరాక్స్ కాపీలను జతచేయండి.
7. తమ దరఖాస్తును స్వంతంగా పంపే రైతులు నింపిన దరఖాస్తు ఫారం యొక్క హార్డ్ కాపీని, సపోర్టింగ్ డాక్యుమెంట్లతో పాటుగా, పైన పేర్కొన్న చిరునామాకు నేరుగా లేదా పోస్ట్ ద్వారా పంపాలి.
8. ఇమెయిల్ ద్వారా పంపబడ్డ అప్లికేషన్ కూడా ఆమోదించబడుతుంది. అలాంటప్పుడు ఇమెయిల్‌లో పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారం పై సంతకం చేయబడ్డ స్కాన్ ఇమేజ్ లు జతచేయాల్సి ఉంటుంది.
9. దరఖాస్తు నింపటంలో లేదా మాకు పంపించే విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా మమ్మల్ని సంప్రదించవచ్చు.
10. దరఖాస్తుతో పాటు ఏరువాక మాసపత్రిక చందా రసీదును జతపరచండి. చందా రసీదు లేనివారి ధరఖాస్తులు స్వీకరించబడవు.
11. దరఖాస్తును పంపించుటకు ఆఖరు తేది : **నవంబర్ 24, 2024**
12. గత సంవత్సరం ఏరువాక ఫౌండేషన్ అవార్డు తీసుకున్న వారి ధరఖాస్తులు ఈ సంవత్సరం పరిగణించబడవు.

**E-mail: eruvaakafoundation@gmail.com**

**7075751969, 7075612969**